















# ఫ్లార్డ్ కుర్తా

*మీరు కుర్తాస్ ధరించడం ఇష్టపడితే ఈ ట్యుటోరియల్ మీ కోసం!*

## కావాల్సిన మెటీరియల్

45 అంగుళాల వెడల్పు గల 5 మీటర్ల ఫ్యాబ్రిక్.
ఫ్లార్డ్ కుర్తాకి కావాల్సిన టెంప్లేట్ ని మీరు మా వెబ్ సైట్ www.ushasew.com నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు
చాక్ పీస్
కత్తెర
రూలర్
ఇంచ్ రెడీ బియాస్ స్ట్రిప్
బీడెడ్ పిన్నులు
ఇంకా ఒక 9 అంగుళాల కన్సీల్డ్ జిప్పర్

అంత్యంత సులభమైన ఫ్లార్డ్ కుర్తాని కుట్టటానికి, టెంప్లేట్ ప్రకారం మనం ఫ్యాబ్రిక్స్ ని కత్తిరించుకోవాలి, అలాగే టోర్సో ముక్కలను సిద్ధం చేసుకోవాలి, చేతులను ఎటాచ్ చేయాలి, స్కర్ట్ కి ముందు, వెనుక భాగాలకు జోడించాలి, సైడ్ సీమ్స్ కుట్టాలి, జిప్పర్ ని ఎటాచ్ చేయాలి, హెమ్ లైన్ ని పూర్తి చేయాలి, అంతే అయిపోయింది.


## స్టెప్ 1: టెంప్లేట్ మార్కింగ్ ఇంకా కటింగ్

మీకు ఇష్టమైన ఫ్యాబ్రిక్ ని టేబుల్ మీద పరచడంతో మొదలుపెడదాం. ఈ వీడియోలో చూపించినట్టు దాన్ని పైనుంచి, కింద నుంచి లోపలికి మడవండి. మధ్యలో పాయింట్ ఖచ్చితంగా ఫ్యాబ్రిక్ మధ్యలోకి వచ్చేలా చూసుకోవాలి. ఇప్పుడు, www.ushasew.com నుండి డౌన్లోడ్ చేసుకున్న టెంప్లేట్స్ ని శభాష్ మొదలుపెడదాం.


ముందుగా,ఫ్రంట్  టాప్ టెంప్లేట్ ని, ఫ్యాబ్రిక్ కిందవైపు పెడదాం. టెంప్లేట్స్ మడత దగ్గర ఎక్కడ ఉన్నాయో బాగా చూసుకోవాలి. బీడెడ్ పిన్నులతో ఫ్యాబ్రిక్ కి టెంప్లేట్ ని గుచ్చుకోవాలి. ఆ తర్వాత వెనుక టెంప్లేట్ ని ఫ్యాబ్రిక్ మిగిలిన సగం మీద పెట్టుకోవాలి, ఇదిగో ఇక్కడ చూపించినట్టుగా. అలాగే అది కదలకుండా పిన్ పెట్టాలి.మనం మిగిలిన టెంప్లేట్స్ కి వెళ్లడానికి ముందు, ఒక చాక్ తో ఫ్యాబ్రిక్ మీద పిన్ చేసిన టెంప్లేట్స్ ని మార్క్ చేసుకోవాలి. టెంప్లేట్ మీద మీరు ఒక చిన్న త్రిభుజాన్ని గమనించి ఉండొచ్చు, దాన్ని కూడా మనం మార్క్ చేద్దాం, ఆ త్రిభుజం కింద రెండు గీతలు పెట్టండి, ఇప్పుడు పైన మార్క్ చేసుకోవాలి. ఇదే విధంగా వెనుక టెంప్లేట్ కి కూడా చేసుకోవాలి.ఇప్పుడు టెంప్లేట్ కి ఉన్న పిన్నులను తీసేసి మార్కుల మీద కట్ చేయటం మొదలుపెడదాం. చెయ్యి కదపకుండా, జాగ్రత్తగా కట్ చేయాలి. అది అయ్యాక, మన వెనుక, ముందు భాగం ఈ విధంగా కనిపిస్తుంది. ప్రస్తుతానికి వీటిని పక్కన పెట్టి మిగిలిన భాగాలను కట్ చేయటం మీద దృష్టిపెడదాం.











ఫ్యాబ్రిక్ ని తెరిచి, ఈ వీడియోలో చూపించినట్లుగా మడుచుకోవాలి, ముందు వైపుది ముందు ఉండాలి. ఇప్పుడు ఫ్యాబ్రిక్ మీద స్కర్ట్ టెంప్లేట్ పెడదాం. స్కర్ట్ ఫ్యాబ్రిక్ ని మూలకి మూలగా పెట్టండి, అప్పుడే మడిచిన వైపు ఫ్యాబ్రిక్ మడతతో సరిగ్గా ఉందని తెలుస్తుంది. శెభాష్ ఇప్పుడు ఫ్యాబ్రిక్ మీద టెంప్లేట్ అంచులని గీసుకోవాలి. అలా చేసిన తర్వాత, టెంప్లేట్ ని తీసేసి, కత్తెరతో ఆ మార్కుల పక్కనుంచి కత్తిరించుకోవాలి. స్కర్ట్ ముక్క ఇదిగో ఈవిధంగా ఉంటుంది.


ఐతే మనం ఇంకో స్కర్ట్ ముక్కని కూడా కట్ చేసుకోవాలి. ఈ రెండు ముక్కల్లో ఒకటి వెనుక భాగం అవుతుంది, మరొకటి స్కర్ట్ ముందు భాగం అవుతుంది.

ఇప్పుడు, మిగిలిన ఫ్యాబ్రిక్ ని తీసుకుని, దాన్ని ఇక్కడ చూపిస్తున్నట్టు మడుచుకోవాలి, ముందువైపు ఉండేదాన్ని పైన పెట్టి, స్లీవ్ టెంప్లేట్ ని దాని పైన పెట్టాలి. బీడెడ్ పిన్స్ తో దాన్ని ఫ్యాబ్రిక్ కి గుచ్చుకోవాలి, ఒక చాక్ పీస్ తో ఫ్యాబ్రిక్ మీద దాన్ని మార్క్స్ చేసుకోవాలి. ఇలా దీన్ని చేసేటప్పుడు జాగ్రత్తగా కట్ చేసుకోవాలి లేదంటే మీ ఫ్లార్డ్ కుర్తా డిజైన్ పాడైపోవచ్చు. ఇప్పుడు మనం మొత్తం కటింగ్ ని పూర్తిచేసాం.

## స్టెప్ 2: అప్పర్ టోర్సో పీస్ ని చేయటం







తరువాతి స్టెప్ కోసం, మనం టాప్ ముందు, వెనుక భాగంతో పని చేస్తాం. వాటిని తీసుకుని టేబుల్ మీద పెట్టాలి, ఉల్టావైపు పైన ఉండాలి. ముందు టెంప్లేట్ ని మళ్ళీ తీసుకుని దాన్ని ఇక్కడ చూపిస్తున్నట్టుగా ఫ్యాబ్రిక్స్ మీద పెట్టుకోవాలి. త్రిభుజాలు గుర్తున్నాయిగా? అవి మధ్యలో ఉండే చుక్కలు. ఇప్పుడు మనం వాటిని మార్క్ చేసుకుందాం. ఫ్రంట్ ఫ్యాబ్రిక్ రెండు సగాలను మార్క్ చేసుకోవాలి, కింద వైపు రెండు నొక్కులు పెట్టుకోవాలి, పైన ఒకటి పెట్టుకోవాలి. డార్ట్స్ కుట్టటానికి త్రిభుజం చేయటానికి పాయింట్లని కలపడానికి ఒక రూలర్ ని వాడుకోవాలి. ఇదే పద్ధతిని వెనుక ముక్కకి కూడా రిపీట్ చేయాలి. డార్ట్స్ చేయడానికి బ్యాక్ యొక్క టెంప్లేట్ ని ఉపయోగించుకోవాలి. రెండు సగాల మీద త్రిభుజం పాయింట్స్ ని మార్క్ చేసుకోవాలి, రూలర్ తో వాటిని జాయిన్ చేసుకోవాలి.









సిద్ధం అయ్యాక, ఆ ముక్కలను మీ ఉషా వండర్ స్టిచ్ ప్లస్ సూయింగ్ మెషిన్ దగ్గరకు తీసుకువెళ్ళండి. ముందు ముక్కని తీసుకుని, ఈ వీడియోలో చూపించినట్టుగా అడుగున ఉన్న రెండు త్రిభుజం పాయింట్లకి సరిపోయే విధంగా గీసిన గుర్తులను ఉపయోగించి క్లోత్ ని తీసుకుని పించ్ చేయాలి. ప్రెస్సర్ ఫూట్ తో త్రిభుజం పైన అలైన్ చేయాలి. పాటర్న్ సెలక్టర్ డయల్ ని ఏ‌A కి సెట్ చేసుకోవాలి, కుట్టు పొడవుని 3 కి సెట్ చేసుకుని లైన్ పక్కనే కుట్టుకోవాలి . మీరు కుట్టేటప్పుడు ఆ కుట్లు గట్టిగా ఉండటానికి మొదట్లోను, చివర్లోను రివర్స్ కుట్లు వేయటం మాత్రం మర్చిపోకూడదు. రెండో సగానికి కూడా ఇంకో త్రిభుజం మీద ఇదే ప్రక్రియని రిపీట్ చేయాలి. మిగిలిన దారాన్ని కత్తిరించుకోండి, ఇప్పుడు మీ ఫ్రండ్ డార్ట్స్ రెడీ అయ్యాయి.








ఇప్పుడు మనం బ్యాక్ పీస్ కి కూడా ఇలా డార్ట్స్ చేసుకోవాలి. త్రిభుజం గుర్తులు పెట్టుకున్న మెటీరియల్ అడుగున పించ్ చేసుకుని, కుట్టాలి, అంతే అయిపోయింది. ఇదే విధంగా ఇంకో సగానికి చేయాలి. అదనంగా ఉన్న దారం పోగుల్ని కత్తిరించుకోవాలి. అంతే మీరు కుట్టేసారు. మీ డార్ట్స్ ముందు వైపు అలాగే వెనుక వైపు కూడా ఈ విధంగా ఉండాలి.



ఇప్పుడు మనం రెండు ముక్కలని కలిపి కుట్టాలి. ఒకసారి ఇప్పటి వరకు చేసింది చూసేద్దాం, ఇది ఉల్టా పక్క, ఇది సరైనా పక్క. రెండు ముక్కలను ఒకదానికి ఎదురుగా ఇంకోదాన్ని పరుచుకోండి, సరిగ్గా ఉన్నదాన్ని పైన ఉంచాలి. అవి కదలకుండా ఒకే చోట ఉండటానికి బీడెడ్ పిన్నులతో రెండిటిని కలిపి పిన్నులతో గుచ్చుకోవాలి. ఇక ఆ ఫ్యాబ్రిక్స్ ని మీ ఉషా సూయింగ్ మెషిన్ దగ్గరకు తీసుకువెళ్లండి. ఇప్పుడు భుజాలు కుట్టటంతో మొదలుపెడదాం.

ప్రెస్సర్ ఫూట్ తో ఫ్యాబ్రిక్ ని అలైన్ చేసుకుని కుట్టటం మొదలుపెట్టాలి, కొన్ని కుట్లు వేసిన తర్వాత రివర్స్ కుట్లు వేసి కుట్టటం కొనసాగించాలి. ఇలాగే ఇంకో భుజాన్ని కూడా కుట్టుకోవాలి. కుట్టిన తర్వాత, అదనంగా ఉన్న దారం పోగులను కత్తిరించుకోండి. జాగ్రత్తగా కుట్టాలి, లేదంటే మీ కుట్లు ఈ విధంగా పడొచ్చు.











## స్టెప్ 3: నెక్ లైన్ ని పూర్తి చేయటం

ఇప్పుడు మనం నెక్ లైన్ దగ్గరికొద్దాం. దీనికి ప్రత్యేకమైన ఫినిష్ ఇవ్వడానికి, కుట్టేటప్పుడే దీనికి బ్లూ బియాస్ ని జోడిద్దాం. అలా చేయడానికి సిద్ధంగా ఉన్న బియాస్ స్ట్రిప్ ని తీసుకోండి. నెక్ లైన్ ఎంత ఉందో అంత వరకు కొలుచుకుని దాన్ని ఒక అంగుళం ఎక్కువగా తీసుకుని కత్తిరించుకోండి. మీ టాప్ ని లోపలది బయటికి వచ్చేలా తిప్పుకోండి, అయితే సరైన పక్క మీవైపు ఉండేలా చూసుకోవాలి. ఇప్పుడు ఏవైనా మడతలు ఉంటే వాటిని తెరవండి, రిబ్బన్ ఉండొచ్చు, దాన్ని సరిగ్గా సగానికి మడుచుకోవాలి. మడిచిన బియాస్ స్ట్రిప్ నెక్ లైన్ అంచుకి సరిగ్గా ఉండేలా చూసుకోవాలి, అలాగే దాన్ని నెక్ లైన్ కుడివైపుకి కుట్టటం మొదలుపెట్టాలి. చుట్టూ కుట్టాలి. అది అయ్యాక, కుట్లు గట్టిగా ఉండేందుకు రివర్స్ స్టిచ్ సెలక్టర్ ని ఉపయోగించాలి. అదనపు స్ట్రిప్ ని కత్తిరించుకోవాలి. తరువాతి స్టెప్ కోసం, బియాస్ స్ట్రిప్ ని మడుచుకోవాలి. ఈ స్ట్రిప్ ని ఇక్కడ చూపిస్తున్నట్టుగా పైన కుట్టుకోవాలి. తరువాత స్టెప్ కోసం బియాస్ స్ట్రిప్ ని రాంగ్ సైడ్ వైపు మడుచుకుని, ఆ మడత మీద కుట్టాలి. ఇది కొంచెం కష్టంగా ఉండొచ్చు, కానీ ఫలితం మాత్రం అద్భుతంగా ఉంటుందని మాట ఇస్తున్నాను.

మీరు పూర్తి చేసిన నెక్ లైన్ ఈవిధంగా ఉండాలి.

## స్టెప్ 4: చేతులు జోడించటం









ఇప్పుడు మనం టాప్ కి చేతులను జోడించటం గురించి చూద్దాం. మీ చేతుల ముక్కలను తీసుకోండి, వాటిని సగానికి మడవండి, ఇక్కడ చూపిస్తున్నట్టుగా మధ్యభాగంలో నొక్కుకోండి. ఇది ముందు వైపుది, దీన్ని ముందు వైపు, వెనుక ముక్కని వెనుక అటాచ్ చేయాలి. అలాగే ఈ వీడియోలో చూపించినట్టుగా భుజాలకు చేతుల మధ్య భాగాన్ని మ్యాచ్ చేసుకోవాలి, ముక్కలు కదలకుండా ఒకచోట ఉండేలా వాటికి పిన్ పెట్టుకోవాలి. చేతికి మొత్తం పిన్నులు పెట్టుకోవాలి. మనం ఫ్యాబ్రిక్ కి ఉల్టా వైపు కుడుతున్నామన్న సంగతి గుర్తుంచుకోండి, ముందువైపు ఇంకా ఏమీలేదు. ఇదే ప్రక్రియని ఇంకో చేతికి కూడా రిపీట్ చేసుకోవాలి, మ్యాచ్ చేసి పిన్నులు పెట్టుకోవాలి. ఇప్పుడు వాటన్నిటినీ కలిపి కుట్టే సమయం వచ్చింది.



ప్రెస్సర్ ఫూట్ అంచుకి ఫ్యాబ్రిక్ ని సరిగ్గా పెట్టుకుని కుట్టటం మొదలుపెట్టటం, కుట్టేటప్పుడు పిన్నులను తీసేయండి. అదనంగా ఉన్న దారం పోగులను కత్తిరించేయండి, ఇదే విధంగా ఇంకో చేతిని జోడించండి. అద్భుతంగా ఉంది కదా? మనం ఇప్పుడు సగంలో ఉన్నాం.

## స్టెప్ 5: స్కర్ట్ భాగాన్ని ఎటాచ్ చేయటం.








స్కర్ట్ ని తగిలించే సమయం వచ్చింది కుర్తా పై భాగాన్ని తెరిచి దాన్ని రాంగ్ సైడ్ కి తిప్పుకోవాలి. ముందు కిందవైపు ఉండాలి, వెనుక మీ వైపు ఉండాలి. స్కర్ట్ ముందువైపు ని తీసుకుని రాంగ్ సైడ్ ని పైకి ఉంచాలి. ఈ వీడియోలో చూపిస్తున్నట్టుగా టాప్ ముందు వైపుని స్కర్ట్ ముందు వైపుకి పిన్ను పెట్టుకోవాలి. అదే విధంగా, స్కర్ట్ వెనుక భాగాన్ని టాప్ ముక్క వెనుకకి పిన్ను పెట్టుకోవాలి.




మనం ఇప్పుడు వాటిని కుట్టాలి. ప్రెస్సర్ ఫూట్ అంచుకి ఫ్యాబ్రిక్ ని అలైన్ చేసుకుని కుట్టటం మొదలుపెట్టాలి. కుట్టేటప్పుడు పిన్నులను తీసేయాలి. అలాగే ఇంకోవైపు కూడా కుట్టాలి. ఏమైనా దారం పోగులు అదనంగా ఉంటే కత్తిరించేయండి.











## స్టెప్ 6: పక్క కుట్టుని పూర్తి చేసి జిప్పర్ ని జోడించటం

తరువాత  మనం ఇక పక్క కుట్టు విషయం చూద్దాం, చంకల దగ్గర నుండి కుర్తా కింద వరకు కుట్టాలి. ఫ్యాబ్రిక్ కదలకుండా ఉండటానికి చంకల దగ్గర్నుంచి పిన్నులు పెట్టుకోవాలి. స్లీవ్, టాప్ కలిసే చోటుకి వచ్చినప్పుడు, స్కర్ట్ వైపు రెండు అంగుళాలు కొలిచి, గుర్తు పెట్టుకోవాలి, అక్కడ జిప్ ని అటాచ్ చేస్తాం.

అక్కడ కూడా ఫ్యాబ్రిక్ కి పిన్ను పెట్టుకోవాలి. మీ మ్యాచింగ్ జిప్ ని బయటికి తీసి, పొడవు కొలిచి ఇక్కడ చూపిస్తున్నట్టుగా జిప్ ముగిసే చోటుకి పైన 1 ½ అంగుళాలు గుర్తు పెట్టుకోవాలి. ఇక ఫ్యాబ్రిక్ కి పిన్ పెట్టుకోవాలి, జిప్పర్ ముందువైపు ఫ్యాబ్రిక్ కి సరైన వైపు ఉండాలి, కాబట్టి జిప్పర్ వెనుక వైపు మీవైపు ఉండాలి, బీడెడ్ పిన్నులతో దాన్ని కదలకుండా పెట్టండి. అది అయ్యాక  ఇంతకుముందులాగే ఫ్యాబ్రిక్ ని కలిపి పిన్నులు పెట్టటం మొదలుపెట్టండి.

జిప్పర్ కి చోటు ఉంచటం కోసం తప్పించి ఇదే విధంగా ఇంకో వైపు కూడా చేద్దాం. చేతి దగ్గర పిన్నులు పెట్టటం మొదలుపెట్టి కుర్తా కింది వరకు పెడుతూ వెళ్లండి.

ఇప్పుడు అన్నిటినీ కలిపి కుడదాం. ప్రెస్సర్ ఫూట్ తో చేతి చివర్ని అలైన్ చేసి మొదలుపెట్టండి, కుట్టేటప్పుడు చంకల దగ్గర ఉన్న పిన్నులు తీసేయండి, కుట్టటం కొనసాగించడానికి సూదిని తొలగించకుండా ఫ్యాబ్రిక్ ని తిప్పే కీలకమైన కిటుకుని ఉపయోగించండి. దీని వల్ల మొత్తం ఒకే కుట్టులాగా ఉంటుంది. రివర్స్ కుట్టుతో పక్క కుట్టుని పూర్తి చేయండి.

మరోవైపుకి, చేతికి బతులుగా కింద నుంచి మొదలుపెట్టండి, జిప్పర్ వరకు అలాగే కుట్టటం కొనసాగించండి. ఇప్పుడు జిప్పర్ గురించి మర్చిపోండి. జిప్పర్ ఎక్కడ ముగుస్తుందో అక్కడ్నుంచి మళ్ళీ మొదలుపెట్టి పైకి కుట్టటం మొదలుపెట్టండి.

అది అయిన తర్వాత, రెగ్యులర్ ప్రెస్సర్ ఫూట్ ని తీసేసి జిప్పర్ ఫూట్స్ ని పెట్టుకోవాలి. ఇక్కడ చూపిస్తున్నట్టుగా జిప్పర్ ని కుట్టటం మొదలుపెట్టండి. జిప్పర్ ని కుట్టటం కొంచెం కష్టంగా ఉంటుంది, కాబట్టి కాస్త జాగ్రత్తగా ఉండాలి. మనం ఫ్యాబ్రిక్ కి ఒకవైపు జిప్ ని కుట్టటంతో మొదలుపెట్టాం, అలాగే ఇంకోవైపున కూడా కుట్టాలి. కానీ ఇది ఇలా కాదు. మనం జిప్పర్ అంచు మధ్యలో కూడా కుట్టాలి, జిప్పర్ పళ్ళు రెండువైపుల కూడా కుట్టాలి. పళ్ళకి వీలైనంత దగ్గరగా రాంగ్ సైడ్ మీద కుట్టాలి. అది అయ్యాక, అడ్డంగా పెట్టిన గుర్తుల మీద కూడా జిప్ గట్టిగా ఉండటానికి కుట్లు వేయాలి.

కుట్టిన జిప్పర్ ఈవిధంగా ఉండాలి. పర్ఫెక్ట్.

## స్టెప్ 7:  స్లీవ్ హెమ్ ఇంకా బాటమ్ హెమ్ ని పూర్తి చేయటం.






ఇప్పుడు జిప్పర్ ఫూట్ ని తీసిఏ A ఫూట్ ని పెట్టుకోండి, హెమ్ లైన్స్ ని మనం స్లీవ్ హెమ్ తో మొదలుపెడదాం, ఇక్కడ చూపిస్తున్నట్టుగా రెండుసార్లు అర అంగుళం చేతిని లోపలికి మడవాలి. సర్క్యులర్ హెమ్స్ కుట్టటానికి సులభంగా ఉండేందుకు వీలుగా మెషిన్ యాక్సెసరీ బాక్స్ ని తీసేసి కుట్టటం మొదలుపెట్టండి. అలాగే స్లీవ్ మొత్తం కుట్టాలి. ఇదే విధంగా ఇంకోవైపు కూడా కుట్టాలి. రెండుసార్లు మడిచి, కుట్టడంతో  ఈ డ్రెస్ ని కుట్టటం ముగించండి.



ఇప్పుడు ఫైనల్ స్టెప్. మనం బాటమ్ హెమ్ పూర్తి చేసాం. అచ్చం స్లీవ్స్ లాగే, ఫ్యాబ్రిక్ ని అర అంగుళం చొప్పున లోపలికి రెండుసార్లు మడిచి కుట్టటం మొదలుపెట్టాలి. మనం ఇలా మొత్తం కుర్తాకి చేయాలి. ఇప్పుడు ఇది కుట్టటం అయిపోయింది.





లోపల దాన్ని బయటికి మడిస్తే చాలు, మీ ఫ్లార్డ్ కుర్తా సిద్ధమైపోయింది. దీన్ని చూడగానే మనం ఎంతో ఇష్టపడతాం. దీన్ని మ్యాచింగ్ బ్రూచ్ తో మీరు అలంకరించుకోవచ్చు. మీకు నచ్చినట్టుగా ప్రయత్నించి చూడండి. ఫ్యాబ్రిక్స్ తో ఆడుకోండి, మీ సొంత మాస్టర్ పీసెస్ ని తయారుచేయండి. ఏంటి ఆలోచిస్తున్నారు? దాన్ని కింద ఉన్న కామెంట్ సెక్షన్లో మాకు తెలియజేయండి. మర్చిపోకుండా లైక్ చేయండి, షేర్ చేయండి, సబ్ స్క్రైబ్ చేయండి.